TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :06 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.31.07.2025 పేజీలు : 8, వెల:రూ.1.00

## ఉచితాల కోసం ప్రత్యేక డిస్కం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. దానిలో భాగంగా రాష్ట్రంలో మరో కొత్త డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ)ను ఏర్పాటు చేయాలని చెప్పారు. వ్యవసాయ ఉచిత విద్యుత్, గృహజ్యోతిలో భాగంగా అందించే 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు, కాలేజీలు సహా ఇతర ఉచిత విద్యుత్ పథకాలన్నీకొత్త డిస్కమ్ పరిధిలోకే తీసుకురావాలని సూచించారు. దానికోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఇంధనశాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఇంధన, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎమ్ స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, టీజీజెన్‌కో సీఎమ్‌డీ హరీశ్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం, టీజీరెడ్కో వీసీఎమ్‌డీ వీ అనీల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధిని నిర్ణయించాలని సూచించారు. దీనివల్ల ఇప్పుడున్న రెండు డిస్కంల పనితీరు మెరుగుపడుతుందనీ, జాతీయ స్థాయిలో రేటింగ్స్ పెరుగుతాయని చెప్పారు. ఇప్పుడున్న టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు పూర్తిగా వాణిజ్య విద్యుత్ కార్యకలాపాలు చేపడుతాయనీ, కొత్త డిస్కమ్ ప్రభుత్వ సబ్సిడీతో నడుస్తూ, విద్యుత్ నిర్వహణ చేపడుతుందని తెలిపారు. దీనిపై వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు అమలు చేయక తప్పదని స్పష్టంచేశారు. డిస్కమ్‌ల పునర్వ్యస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న రుణభారం తగ్గించుకోవాలని అన్నారు. దానికోసం ప్రస్తుతం పదిశాతం ఉన్న వడ్డీ భారాలను 6 శాతానికి తగ్గించుకొనేలా రుణాల రీ షెడ్యూలింగ్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్‌ప్లాం ట్లు ఏర్పాటు చేయాలనీ, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించాలని సూచించారు. ఈ పనుల్ని యుద్ధప్రాతిపదికగా చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయానికి సౌర విద్యుత్ అందించాలనీ, దానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని చెప్పారు. దీనికోసం ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేయాలన్నారు. సచివాలయంలో వాహనాల పార్కింగ్ కోసం సోలార్ రూఫ్ టాప్ షెడ్స్ ఏర్పాటు చేయాలని



సూచించారు. ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకాన్ని రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని ఆదేశించారు. మూడేండ్లలో 2 లక్షల 10వేల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలనీ, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించే లక్ష్యాన్ని చేరుకోవాలని చెప్పారు.

జీఎస్టీ ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)ల ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో వాణిజ్య పన్నుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ పరిధిలోని సంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని సూచించారు. అదే సమయంలో చెల్లింపుదారులకు సంబంధించి అనుమానాలు, సందేహాల నివృత్తికి కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సెంటర్

జీఎస్టీ ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలి నిర్వహణలో ఏఐను వినియోగించుకోవాలని తెలిపారు. జీఎస్టీ, ఇతర పన్నుల విషయంలో పొరుగు రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి మేలైన విధానాలను స్వీకరించాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమీక్షలో సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, వాణిజ్య పన్నుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య



చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

## క్రైస్తవులే బీజేపీ టార్గెట్

దుర్గ్ :అమృత్ తెలంగాణ: ఛత్తీస్‌గఢ్‌లో మానవ అక్రమ రవాణా, బలవంతపు మత మార్పిడి ఆరోపణలపై ఇద్దరు కాథలిక్ నన్స్‌లను అరెస్టు చేయడం 'రాజ్యాంగ విరుద్ధమే కాదు.. చట్టవిరుద్ధం' అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు బృందా కరత్ అన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ సెంట్రల్ జైలులో కేరళకు చెందిన ఇద్దరు నన్స్‌ను కలవటానికి బృందాకరత్‌కు అనుమతి నిరాకరించిన ఆ రాష్ట్ర సర్కారు దిగివచ్చింది. బుధవారం వారిని కలిసేందుకు అనుమతించింది. "ఇది దేశంలోని క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్న దాడి" అని ఆమె, వామపక్ష పార్టీల ప్రతినిధి బృందం, ఒక కాంగ్రెస్ నాయకుడితో కలిసి జైలు వెలుపల విలేకరులతో మాట్లాడారు. 25న ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వే స్టేషన్‌లో నన్స్ ప్రీతి మెర్రీ, వందన ఫ్రాన్సిస్‌లతో పాటు సుకమాన్ మాండవిని ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) అరెస్టు చేశారు. స్థానిక భజరంగ్ దళ్ కార్యకర్త ఫిర్యాదు మేరకు నన్స్‌ను అదుపులోకి తీసుకున్నట్టు వారు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన ప్రాబల్యం ఉన్న నారాయణపూర్ జిల్లాకు చెందిన ముగ్గురు మహిళలను బలవంతంగా మతమార్పిడి చేసి అక్రమంగా రవాణా చేస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. "మేం విన్న, చూసిన దాంతో తీవ్రంగా కలత చెందాం. కల్పిత కేసు ఆధారంగా, ఇద్దరు నన్స్‌ను అరెస్టు చేశారు" అని కరత్



అన్నారు. ఏండ్ల తరబడి పేదలకు సేవ చేస్తున్న ఇద్దరు నన్స్‌ను కక్షసాధింపు చర్యల్లో భాగంగానే బీజేపీ సర్కార్ జైలుకు పంపిందని వెల్లడించారు. "ప్రస్తుతం వారు జ్వరం, ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. అయినప్పటికీ వారిని నేలపైనే పడుకోబెట్టారు. దేశంలో ఏం జరుగుతోంది. ఈ చర్య చట్టవిరుద్ధమే కాదు, రాజ్యాంగ విరుద్ధం కూడా. ఇది దేశంలోని క్రైస్తవులే లక్ష్యంగా చేస్తున్న దాడి. ప్రాథమిక మానవ విలువలను సైతం తుంగలో తొక్కుతున్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన పాలనకు బదులుగా గూండాల పాలన కొనసాగుతోందని బృందా దుయ్యబట్టారు. అమాయకుడైన ఓ గిరిజన వ్యక్తిని సైతం అరెస్టు చేశారని తెలిపారు. గిరిజనుల శ్రేయోభిలాషులమని చెప్పుకునే బీజేపీ సర్కార్ గిరిజనుడిపై దాడికి పాల్పడటం సిగ్గుచేటు అని ఆమె అన్నారు.

వారిపై మోపిన మానవ అక్రమ రవాణా, మతమార్పిడి ఆరోపణలను కరత్ తిరస్కరించారు. "భారతీయ పౌరులకు దేశంలో ఎక్కడికైనా ప్రయాణించడానికి, ఉపాధి పొందేందుకు హక్కు ఉంది. దేశంలోని మైనారిటీలపై దాడి చేయడం హిందూత్వ ఎజెండా అయినందువల్లే వారిపై అక్రమ రవాణా ఆరోపణను మోపారు. వారిపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవి" అని ఆమె వెల్లడించారు.

సీఎంను కలిసిన ప్రతినిధి బృందం

ప్రతినిధి బృందం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని కూడా కలిసింది. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మహిళల భద్రత అంశాన్ని రాజకీయం చేయడం దురదృష్టకరమని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. మతమార్పిడికి యత్నించారని సీఎం అభిప్రాయం వ్యక్తం చేయగా, ఆ వాదనను బృందం తోసిపుచ్చింది. సీఎంను కలిసిన వారిలో సీపీఐ(ఎం) నాయకురాలు బృందా కరత్, సీపీఐ(ఎం)ఎంపీలు కె. రాధాకృష్ణన్,ఎ.ఎ.రహీం, సీపీఐ నాయకురాలు అన్నీ రాజా, సీపీఐ ఎంపీ పి.పి.సునీర్, కేసీ (ఎం)ఎంపీ జోస్ కె.మణి. ఉన్నారు.

## ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒకే వేతనం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉపాధి హామీ చట్టంలో భాగంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లందరికీ ఒకే వేతనం అమలు చేయాలని అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఫీల్డు అసిస్టెంట్లతో మంత్రి సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ నాలుగు కేటగిరీలుగా వేతనాలిచ్చే పద్ధతి సరిగాదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 7111 మంది ఫీల్డు అసిస్టెంట్లందరికీ సమాన వేతనం అమలు చేయాలని ఆదేశించారు. గతంలో వారికిచ్చిన హామీ మేరకు సర్క్యులర్ 4779ని రద్దు చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఆ సర్క్యులర్ ద్వారా తొలగించిన ఎఫ్ఏల పునర్నియామకం సాధ్యాసాధ్యాలపై సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. మండలాఫీసుల్లో ఉపాధి హామీ విభాగంలో పనిచేస్తున్న 540 మంది ఎమ్‌సీసీ అటెండర్ల జీతాలను వారి బ్యాంకు ఖాతాల్లోనే జమచేయాలని సూచించారు. ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులుగా మార్చే అంశం, వేతనాల పెంపు, తదితర న్యాయ, ఆర్థికపర అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి భారీ కోతలు పెట్టడం వల్ల రాష్ట్రాలు నష్టపోతున్నాయనీ, ఫీల్డ్ అసిస్టెంట్ల జీత భారం పూర్తిగా రాష్ట్రంపై పడుతున్నదని చెప్పారు. బదిలీలకు అనుమతిస్తున్నట్టు ప్రకటించారు. గ్రూప్ ఇన్సూరెన్స్,



హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేస్తామనీ, హెల్త్ కార్డులు మంజూరీ చేస్తామని ప్రకటించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల ఎక్స్ గ్రేషియాను రూ. 2లక్షలనుంచి రూ. 10 లక్షల వరకు పెంపు, ఉపాధి కూలీల హాజరు నమోదు కోసం ఫీల్డ్ అసిస్టెంట్లకు మొబైల్ ఫోన్ల మంజూరు అంశాలను క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు. వేతన సవరణ, ఆరోగ్య భద్రత,బదిలీఅవకాశాలు,బీమాకల్పన వంటి పలు కీలకాంశాలను పరిష్కరించిన మంత్రి సీతక్కకు ఫీల్డు అసిస్టెంట్లు కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం పట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రపతి ఆమోదించకుంటే న్యాయపోరాటం చేయరెందుకు?

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం పంపించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించకుంటే న్యాయ పోరాటం ఎందుకు చేయడం లేదు? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 4 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 7వ తేదీ ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ఈ సందర్భంగా కవిత వెల్లడించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నానని తెలిపారు.. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఆమె మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదనీ, పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు అనుమతివ్వాలని జాగతి నాయకులు సెంట్రల్ జోన్



డీసీపీకి దరఖాస్తు లేఖను అందజేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం చేస్తున్న ఈ నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బడులపై నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా చెప్పారు. రాష్ట్రంలో అందరికీ విద్యను అందుబాటులో తేవాలని అన్నారు. బడులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యారంగ ప్రగతిలో జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో) కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో బుధవారం డీఈవోల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు సమానమైన విద్యనందించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్‌కు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. విద్యారంగంలో ఇటీవల అనేక విజయాలను సాధించామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గతేడాది కంటే ప్రస్తుత విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను, నిర్ణయాలను




క్షేత్రస్థాయిలో అమలు చేసే కీలక బాధ్యత డీఈవోలపైనే ఉందన్నారు. అపార్, ఆధార్ నమోదు యూడైస్ వివరాలు డిజిటలైజ్ అవుతున్నాయని వివరించారు. పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో తెలంగాణ ర్యాంకు మెరుగైందని చెప్పారు. న్యాస్ సర్వేలోనూ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు.

## నేటి నుంచి కాంగ్రెస్ పాదయాత్ర



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పార్టీ సంస్థాగత అంశాలు, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై కార్యాచరణను ఖరారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయ్యారు. బుధవారం హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో వారు సమావేశమయ్యారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. గురువారం నుంచి ఆగస్టు 4 వరకు పాదయాత్ర, శ్రమదాన కార్యక్రమం యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుంచి పాదయాత్ర ప్రారంభమై ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ వరకు యాత్ర సాగనుంది. మరోవైపు 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ వేదికగా ఉద్యమించేందుకు కార్యాచరణ ప్రకటించారు. ఆగస్టు 5, 6,7 తేదీల్లో ఢిల్లీలో మకాం వేసి కేంద్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలని నిర్ణయించారు. ఢిల్లీలో జరగనున్న ధర్నాకు ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది చొప్పున ప్రత్యేక రైల్లో హస్తినకు పయనం కానున్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొంటారు.

కార్యాచరణ

ఆగస్టు 5న లోక్‌సభ, రాజ్యసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుపట్టడం

6న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా

7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేయడం

# మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక..

## రూరల్ మండలంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పర్యటన

## దిమ్మ గ్రామంలో రహదారుల నిర్మాణానికి భూమి పూజ..



రిబ్బన కట్ చేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



శాసనసభ్యులు పాయల్ శంకర్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మారుమూల గ్రామీణ ప్రాంతాల మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే తన ముందున్న లక్ష్యం అని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ అన్నారు. బుధవారం అదిలాబాద్ రూరల్ మండలం దిమ్మ గ్రామంలో రూ. 7 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బిజెపిలో స్వచ్ఛందంగా చేరారు. దిమ్మ గ్రామాన్ని గత పాలకులు పట్టించుకోలేదని , తమ గ్రామ సమస్యల పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీ ఇచ్చారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనకు అందరి సమస్యలు తెలుసని అన్నారు. తాను చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక రాజకీయ నిందలు మోపుతున్నారని మండిపడ్డారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, పదేళ్లు అధికారంలో ఉన్న వ్యక్తి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు.వర్షాకాలంలో రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి అసెంబ్లీలో గళం ఎత్తడం వల్లే పొలంబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూమన్న. నరేష్ రెడ్డి. రమణ. అశోక్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి. మయూర్ చంద్ర గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి పసుపుల రాజు ఆలూరు రాయల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం

## ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్యే అవాకలు చేవాకులు మానుకోవాలి

## నిధులు తెచ్చేది మేమే పథకాలు ఇచ్చేది మేమే

## మా కృషివల్లే నియోజకవర్గానికి నిధులు

## అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య



మాట్లాడుతున్న గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలోనే 10 సంవత్సరాల అభివృద్ధి బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిందని, కెసిఆర్ చేసిన ధ్వంసాన్ని పూడ్చగలిగామని బోథ్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య అన్నారు పది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉంచిన బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే 18 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన బాగుందని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని, ఎన్నడు లేని విధంగా ప్రజల అవసరాలు తీర్చే విధంగా పొలంబాట, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు, పోడు భూముల,ఆదివాసుల వ్యవసాయ సహకారం కై సోలార్ మోటార్ పంప్ సెట్ లు, ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సభ్యుల ద్వారా నిధులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పక్కాభవనాలు మంజూరు చేస్తుందని, నియోజకవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని దేనని కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తామే తెచ్చామని దంబికాలు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు నియోజకవర్గంలో అన్ని మండలాలను సమానంగా చూడటం లేదని కొన్ని మండలాలపై వివక్ష చూపెడుతున్నారని ఇకపై అన్ని గ్రామాలకు, అన్ని మండలాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పథకాలను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, బోత్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, నేడుగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీర సింగ్,షేక్ అబూద్, సద్దాం, గాజుల అశోక్, కిషన్, సీనియర్ నాయకులు శివుడు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు

# భూపెల్లి శ్రీధర్ ను పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



భూ పెల్లి శ్రీధర్ ను ఆరోగ్యరీత్యా మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఇటీవల అనారోగ్యానికి గురైన జిల్లా కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్ ను మావల మండలం వాఘాపూర్ గ్రామంలోని నివాసంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి వెంట గుడిహత్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, నాయకులు చంద్రయ్య, అల్లూరి చంద్ర శేఖర్ రెడ్డి , మర్సకోల గౌతమ్ , NSUI మావల మండల అధ్యక్షులు కాడే దినేష్ , ఆత్రం శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ: బోథ్ నియోజకవర్గంలోని పొచ్చర ఎక్స్ రోడ్ లో గల సాయి కన్వెన్షన్ హాల్ లో జరిగిన నేరేడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన బూరె కళ్యాణి, సురేందర్ గౌడ్ గార్ల కుమార్తె నికిత - సందీప్ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.. అనంతరం జిల్లా కేంద్రంలో జరిగిన కేంద మల్లమ్మ గంగన్న దస్నాపూర్, ఆదిలాబాద్ కుమారుడు సతీష్ - మేఘన ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట గుడిహత్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి అరుంధతి వెంకట్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, నాయకులు చంద్రయ్య, అల్లూరి చంద్ర శేఖర్ రెడ్డి , మర్సకోల గౌతమ్ ,NSUI మావల మండల అధ్యక్షులు కాడే దినేష్ , ఆత్రం శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రిమ్స్ లో ఆత్మహత్య సహిల్ చౌదరి విద్యార్థి

## ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతున్న సాహిల్ చౌదరి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఎంబిబిఎస్ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ పక్కన రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : రిమ్స్ ఆస్పత్రిలో సాహిల్ మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎగ్జామ్ షెడ్యూల్ ముందు రావడంతో సాహిల్ ఆందోళన చెందాడని తోటి విద్యార్థులు తెలిపారు అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు రాజస్థాన్ నుండి బయలుదేరి ఆదిలాబాద్ కు వస్తున్నారని తెలిపారు. భౌతికకాయాన్ని రాజస్థాన్ కు పంపే విధంగా అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేపడుతుందన్నారు. అదేవిధంగా వసతి గృహంలో నెలకొన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ కాంగ్రెస్...



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం సాత్నాల మండలం జామిని గ్రామ మాజీ ఎంపీటీసీ రేణుక బాయి తో పాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు, సిసి రోడ్లు, పానాది రోడ్ల నిర్మాణాలు, చివరికి స్మశాన వాటికల నిర్మాణాలు సైతం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే సాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదలకు చేరడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపర్చే అభ్యర్థులను గెలిపించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆదిలాబాద్ లో ఎయిర్పోర్ట్ ఏర్పాటు తోపాటు ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు. పోతరాజు రమేష్ . మహేందర్. రోహిదాస్.దినేష్. దాదారావు.. గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ...... రేషన్ బియ్యం పంపిణి లో కేంద్రానిదే పెద్ద వాటా

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గారు..



నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా జూలై 30 అమృత్ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం పంపిణిలో కేంద్ర ప్రభుత్వానిదే పెద్ద వాటా అని ఎమ్మెల్యేలిపవార్ రామరావ్ పటేల్లి అన్నారు. బుధవారం సూరలోక గార్డెన్ లో లబ్ధిదారులకు కొత్త రేషన్ పంపిణి చేసిన సందర్భంగా మాట్లాడారు. రేషన్ బియ్యం కోసం కిలోకు 40 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత పాలకులు 10సంవత్సరాల పాటు రేషన్ కార్డు లు ఇవ్వక పోవడం తో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించడం మంచి పరిణామం అన్నారు.నా హయాంలో నియోజకవర్గం లో 17 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు అందించడం సంతోషంగా ఉందన్నారు.కార్డుల పంపిణి ప్రక్రియ నిరంతరాయంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎం. పి. డి. వో. సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# భైంసాలో బుధవారం - ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గారు బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 10 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

పట్టణంలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలి.
డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను ఆరికట్టాలి
రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు, పంచాయితీ మరియు మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలి.
పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలలో పోలీసు నమ్మకాన్ని పెంపొందించాలి.
రాత్రి సమయాలలో అనవసరంగా తిరిగే వారి పట్ల చట్టపరమైన చర్యలు.
జిల్లాలో ఎలాంటి గాంజాయి లభించకుండా కట్టుదిట్టమైన చర్యలు అవలంబించాలి.
పోలీస్ స్టేషన్ల నందు వర్టికల్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలి.
రౌడీ షీటర్లను, సస్పెక్ట్ షీటర్ల పై తరచూ తనిఖీ నిర్వహిస్తుండాలి.
నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహన.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బంది ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలలో పోలీసుల నమ్మకాన్ని పై మరింతగా పెంపొందించేందుకు పోలీసులు బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో రాత్రి సమయాలలో ప్రతిష్టంగా పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేయాలని, రాత్రి సమయాలలో వ్యాపార సముదాయాలు మూసి వేసే విధంగా చూడాలన్నారు. రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు మరియు పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి గ్రామాన సందర్శిస్తూ పోలీసు మీ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. పోలీసులకు సంబంధించిన గ్రామాలలో ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గంజాయి మట్కా పేకాట లాంటివి నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. విసిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ జరుగుతుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరించాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కష్టపడుతూ జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గంజాయి సేవించే వారిని పండించే వారిని రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న వర్టికల్స్ను ఖచ్చితంగా అమలు చేయడం వల్ల పోలీస్ స్టేషన్ నిర్వహణ సులువుతోందని సూచించారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ న్యాయస్థానాల నందు శిక్షలు పడేవిధంగా దర్యాప్తులను చేయాలని సూచించారు. పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా డయల్ 100 మరియు బ్లూ కోర్టు సిబ్బందితో పర్యవేక్షించాలని సూచించారు. రౌడీ షీట్స్ మరియు సస్పెక్ట్ షీట్స్ నమోదైన వారిని తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు కోర్టులలో చార్జ్ షీట్ దాఖలు చేయవలసిన కేసుల వివరాలు క్షుణ్ణంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ అధికారితో అడిగి తెలుసుకుని కేసుల దర్యాప్త వివరాల పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసీబుల్లా, సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్ర వర్ధన్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఐటి కోర్, ఎన్ఐబి, ఫింగర్ప్రింట్, కమ్యూనికేషన్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ 5000/- జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు.

2023 సంవత్సరంలో గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.
పదిమంది సాక్షుల విచారణ.
పోలీసు అధికారులను, లైసెన్ అధికారి, సిడిఓ లను అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ వివరాలలో

కోర్టు లైసెన్ అధికారి ఎం గంగా సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు సిందే రాహుల్ %ం/శీ% కిషన్ రావు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, బాధితుడు పేర్కొంటూ నిందితుడు ముర్కుటే సాయినాథ్ (21) S/O బాలాజీ, అదే గ్రామానికి చెందిన వ్యక్తి మరియు బాధితుడు అయినటువంటి ఫిర్యాదుదారు సోదరులకు షిండే ముకుంద్ తరచూ ఇంటి స్థలం విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవని, ఈ క్రమంలోనే తేదీ 07.09.2023 రోజున ఉదయం 10 గంటల సమయంలో ఇంటి స్థలం గురించి మురుక్కుటే శశికళతో మాట్లాడుతుండగా నేరస్థుడు ముర్కుటే సాయినాథ్ బాధితుడు అయినటువంటి షిండే ముకుంధ్ ను చంపాలనే ఉద్దేశంతో తల వెనుక భాగంలో కొడవలితో కొట్టగా గాయాలు అయి హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ విషయంపై అప్పటి ఎస్సై ఇమ్రాన్ క్రైమ్ నెంబర్ 126/23 తో సెక్షన్ 307 తో కేసు నమోదు చేసి విచారణ జరిపి కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికారి బి రవీందర్ రెడ్డి పదిమంది సాక్షులను కోర్టులో హాజరుపరచగా పిపి రహీం గారు కేసును వాదించగా ఈరోజు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు గారు నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు ఐదువేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని కోర్టు లైసన్ అధికారి తెలిపారు. ఇట్టి విషయంపై కోర్టు నందు నిందితులకు శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇచ్చోడ , బోథ్ మండలం లోని రైతువేధికలో బుధవారం ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ , బోథ్ మండలం లోని రైతువేధికలోలో బుధవారం ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి రేషన్ కార్డులు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందని ఆన్నారు. ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే వారి రేషన్ కార్డు ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు ఇచ్చోడ 152, సిరికొండ 61. మొత్తం 213 బోథ్ 73, నెరడిగొండ 35, సొనాల 104 , మొత్తం 212 లబ్ధిదారులకు కలెక్టర్, ఎంఎల్ఏ, అదనపు కలెక్టర్ , లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, ఆత్మ ఛైర్మెన్ రాజుయదవ్, AMC ఛైర్మెన్ గంగారెడ్డిలు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, MRO సుభాష్ చందర్, ఎంపిడిఓ,, రెవెన్యూ , పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అటవీ ప్రాంత అభివృద్ధికి మంజూరైన పనులు, లభించిన అటవీ అనుమతులు, చేపట్టిన పనుల పురోగతిని అధికారుల వద్ద నుండి వివరంగా తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, తండాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, వంతెనలు, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అయా ప్రాంతాల్లో అవసరమైన చోట్ల అటవీ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా సర్వేలు నిర్వహించాలని పేర్కొన్నారు. నిర్మాణ పనుల కోసం సంబంధిత అటవీ అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. పునరావాస గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల నగదు, భూములు తదితర పరిహారాలు అందజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బుధవారం పశుసంవర్ధక శాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా జిల్లాలోని పశు వైద్య అధికారులతో , బ్యాంకర్స్ తో సమావేశం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బుధవారం పశుసంవర్ధక శాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా జిల్లాలోని పశు వైద్య అధికారులతో , బ్యాంకర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్యంగా NLM నేషనల్ లైఫ్ మిషిన్ లో భాగంగా 31 యూనిట్స్ కు సంబంధించిన జిల్లాలోని లబ్ధిదారులు సంబంధిత బ్యాంక్ మేనేజర్లు LDM లతో యూనిట్ మంజూరులో జాప్యం గురించి కలెక్టర్ గఆరా తీశారు. జిల్లాస్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో , నేషనల్ లెవెల్ లో ప్రాబ్లమ్స్ ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు యూనిట్ సాంక్షన్ చేయాలనీ ఆదేశాలు ఇచ్చారు. బ్యాంకర్స్ కూడా సిబిల్ సమస్యకు పరిష్కారం చూపుతూ మంజూరుకు సహాయపడతామని సహాయం చేయగలుగుతామని కలెక్టర్ కు విన్నవించారు. 15 ఆగస్టు లోపు లబ్ధిదారులకు యూనిట్స్ మంజూరు చేసిన సంబంధిత బ్యాంక్ మేనేజర్లకు స్వతంత్ర దినోత్సవం రోజున లబ్ధిదారులతోపాటు బ్యాంక్ మేనేజర్ ద్వారా మంజూరి పత్రం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా పశువులకు వచ్చే వ్యాధుల విషయమై పశుసంవర్ధక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కుక్క కాటు వలన ప్రమాదం నిమిత్తం మునిసిపాలిటీలో గల బంగారుగూడలో ఉన్న హెల్త్ సెంటర్ లో కుటుంబ నియంత్రణ కొరకు మునిసిపాలిటీ అధికారులతోమాట్లాడి ఆపరేషన్ కొరకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్స్ LDM, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ కిషన్ , డాక్టర్ ఆర్ రామారావు. డాక్టర్ గోపి కిషన్ , డాక్టర్ గోవింద్ నాయక్ జిల్లాలోని పశు వైద్యులు , బ్యాంకర్లు , తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ప్రారంభం కానున్న "ఆకాంక్ష హ్యాట్" హస్తకళల ప్రదర్శన కార్యక్రమాలు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : పట్టణంలోని అంబేద్కర్ భవనంలో రేపటి నుంచి (జూలై 31, గురువారం) "ఆకాంక్ష హ్యాట్" పేరుతో హస్తకళల ప్రదర్శన, కార్యక్రమాలు ప్రారంభమవుతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నీతి ఆయోగ్ అకాంక్ష హ్యాట్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆగస్టు 4వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన హస్తకళల ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించనున్నారని తెలిపారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్, ఖానాపూర్ శాసనసభ్యులు, జిల్లా అధికారులు, ఇతర విశిష్ట అతిథులు హాజరవుతారని చెప్పారు. గతంలో పెంబి మండలంలో నిర్వహించిన నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో ప్రదర్శించిన అత్యుత్తమ సేవలకు గాను జాతీయ స్థాయిలో కాంస్య పతకం లభించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. దీనిని పురస్కరించుకుని రేపటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంస్య పతక విజేతలైన పెంబి మండల అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, స్వయం సహాయక మహిళలు. ఇతర ఫ్రంట్లైన్ సిబ్బందిని జిల్లా స్థాయిలో సన్మానించనున్నట్టు వెల్లడించారు. ఈ ఘనత జిల్లాకు గర్వకారణమని, వారి సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో జరగబోయే ప్రశంసా కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరుతూ, జిల్లా ప్రజలు హస్తకళల ప్రదర్శనను ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ కోరారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళు ్లగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్అ మాజీద్, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన అధికారులకు ఘనంగా వీడ్కోలు

నిజామాబాద్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ జిల్లాలో వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు అధికారులు ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మాన మహోత్సవం నిర్వహించారు. కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవీ విరమణ చేస్తున్న జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జగన్నాథ చారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు చెందిన ఏ.పీ.ఓలు లక్ష్మారెడ్డి, పీ.వీ.రమణల ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. వారు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఒకేసారి ఐదుగురు అధికారులు పదవీ విరమణ చేస్తుండడం జిల్లా యంత్రాంగానికి ఎంతో లోటు అని అన్నారు. అయితే ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, ముప్పై సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో ఎలాంటి రిమార్క్స్ లేకుండా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అనేక సందర్భాల్లో కుటుంబ సభ్యులతో సమయం గడిపే అవకాశం లేకుండా ఉద్యోగులు విధి నిర్వహణలో నిమగ్నం కావాల్సి వస్తుందని అన్నారు. పదవీ విరమణ చేస్తున్న అధికారులు

## పభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాల, బాలికల వసతి గృహాలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఉదయం- సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. సిలబస్‌ను నిశ్చిత సమయంలోగా పూర్తి చేయాలని చెప్పారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కూరగాయలు, వంట సామాగ్రిని పరిశుభ్రంగా నిల్వ ఉంచాలన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే మెరుగైన చికిత్స అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు. అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ భవిత కేంద్రంను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం,తహసీల్దార్‌సుజాత,ఎంపిడిఓసునీత,అధికారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తప్పనిసరి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉండేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరికీ ఆధార్ అనేది అవసరమని, ఆధార్ లేని వారిని గుర్తించి, వీలైనంత త్వరగా వారి నమోదు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన పత్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని, విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ లేని పిల్లల వివరాలు సేకరించి వారికి కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. శిశువులు పుట్టిన వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలు తల్లిదండ్రులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించి, ఆధార్ కోసం నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. మారుమూల గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అధిక జనాభా కలిగిన పంచాయతీలను గుర్తించి ఆధార్ కేంద్రాలను పెంచాలని సూచించారు. బ్యాంకుల్లో ఆధార్ కేంద్రాల విస్తరణపై దృష్టి సారించాలని తెలిపారు. నూతన ఆధార్ కార్డులు మాత్రమే కాదు, ఇప్పటికే ఉన్న కార్డుల వివరాలు సరిగ్గా ఉండేలా అప్డేట్ చేసుకోవడం కూడా అవసరం. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో మెగా ఆధార్ సహాయక శిబిరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆధార్ జారీ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని, అప్డేట్ లేదా జారీ కొరకు అధిక ఛార్జీలు వసూలు చేయరాదని హెచ్చరించారు. ఈ దిశగా అధికారుల నియంత్రణ అవసరమని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, UIDAI RO ఆఫీస్ హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ శోభన్, ఎల్డిఎం రామ్ గోపాల్, ఈడిఎం నదీం, పోస్టల్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి  అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్అ మాజీద్, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## మలబార్లో ఆగస్టు 8 వరకు వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక ఆఫర్లు

నిజామాబాద్ :అమృత్ తెలంగాణ:  వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు ప్రత్యేకించి ఆగస్టు 8 వరకు ప్రత్యేకమైన ఆఫర్లను అందించడం జరుగుతుందని మలబార్ స్టోర్ హెడ్ అజయ్, స్టోర్ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ, బాధ్యతగల ఆభరణాల బ్రాండ్ల లో ప్రఖ్యాతిగాంచిన గోల్డ్ డైమండ్స్ మలబార్ వినియోగదారులకు ప్రత్యేకంగా ఈ ఆఫర్లను అందిస్తుందని, వినియోగదారులు ఎంతో భక్తి శ్రద్ధలతో , శాశ్వత సౌందర్యంతో వరలక్ష్మీ వ్రతం వేడుకకు వినియోగదారులను ఆహ్వానిస్తున్నాము అని అన్నారు.  పవిత్రమైన ఈ పండుగను స్మరించుకొనుటకు, వేడుకలకు మెరుపులు అద్దడానికి, ప్రతి పండుగకు ప్రాముఖ్యతను జోడించడానికి మలబార్ 100% జెన్యూన్ ఆఫర్లను అందిస్తోంది అని, ఈ పండుగలో భాగంగా అన్ని బంగారం, అన్కట్ వజ్రాలు , రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30% ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చును అని, అదనంగా, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపును అందిస్తూ ఆగస్టు 8 వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా నియమ నిబంధనలు , షరతులు వర్తిస్తాయి అని, వరలక్ష్మీ వ్రతం లో ఆయా విలువలను ప్రతిబింబించే ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సందర్భం అని, ప్రతి ఆభరణం సంప్రదాయం, నమ్మకం ,



## బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్  గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు..  బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు.  అందమైన నెక్ లైన్ పుష్కలమైన  స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.


## నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది

బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.



## ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది

గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.




## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో ‘మిలీ’ అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com